

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 266 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 22, ఆగస్టు 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# హైడ్రా సేవలు ఆదర్శం



హైడ్రా విజృంబనది సృష్టి మార్గం

హైడ్రా సృష్టికర్త సీఎంది అద్భుత మార్గం.. హైడ్రా కమిషనర్ ది ఆదర్శ మార్గం

హైడ్రా కదలికలవి సమాజ ఆయూవు పట్టుకు మార్గం

ప్రకంపనాలు సృష్టిస్తున్న ప్రాంతాలను పని కట్టుకొని కాపాడుతున్నారు

యుద్ధ ప్రాతిపదికన ప్రజాసేవకు కట్టుబడి ఉన్నారు

సీఎంది దూరదృష్టి హైడ్రా అద్భుత సృష్టి

మురికి కాలువలను బాగుచేసి వర్షపు నీటిని పంపిస్తున్నారు

నాలల పునర్నిర్మాణం హెడ్రాకే అంకితం,హైడ్రాతోనే సాధ్యం

మురికి వాయువును చేదిస్తూ ప్రాణవాయువును ఇస్తున్నారు

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో హైడ్రా అనే ఒక అద్భుతం సృష్టించబడినది

డాక్టర్ బరిగెల శివ

## హైడ్రా నిర్మాణం విశ్వరూపం

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)


హైడ్రా నిర్మాణం సాంకేతిక రంగాల్లో ఒక అద్భుతమైన సృష్టి లాంటిదని డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. హైడ్రా కమిషనర్ ఐజి ఏవి రంగనాథ్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాలకు చెందిన సోషల్ మీడియాలో అత్యంత పేరు ఘడిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు అంటేనే ప్రజలను వేధిస్తున్నారు అనే ప్రచారాలు ఎక్కువగా కొనసాగించబడుతున్న నేటి సమాజంలో హైడ్రా కమిషనర్ తన అధికార వ్యక్తిత్వ స్వభావానికి ఏమాత్రం తగ్గకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తుండడమే కాకుండా ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ఉన్నత అధికారులందరిలో ఎక్కువ మొత్తంలో పేరు సంపాదించుకున్న పోలీసు ఉన్నతాధికారిగా హైడ్రా సంస్థను ఎప్పటికప్పుడు బలోపేతం చేస్తూ 40 సెంటీమీటర్ల సెల్సియస్ డిగ్రీలతో పైబడి కురిసిన వర్షంతో ఒక్కసారిగా నీట మునిగిన హైదరాబాద్ ప్రాంతాలను మనిషి జీవనానికి ఆయువుపట్టు అవసరమైన రీతిగా తన పదునైన పరిజ్ఞానంతో హైదరాబాద్ ప్రాంతాన్ని

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## కలం గౌరవం ప్రతిష్టాత్మకం

సమాజ నిర్మాణానికి చక్కని ఉదాహరణుడు

అరుదైన గౌరవానికి సంపూర్ణ అర్హుడు జై భీమ్ సంస్థల చైర్మన్

పత్రికా రంగానికి పదునైన సేవలు అందిస్తున్నారు

సమాజాన్ని ప్రభావితం చేస్తున్నందునే అవార్డుకు ఎన్నికయ్యారు

వ్యక్తిగత అవార్డులు గౌరవంతో పాటు బాధ్యతను పెంచుతాయి

ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్స్ 2025లో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు

డాక్టర్ బరిగెల శివకు ఘన సన్మానం




అమీర్‌పేట వరదపై హైడ్రా, గ్రేటర్ హైదరాబాద్

## మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల సమాలోచనలు

క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇరు విభాగాల అధికారులు



## కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్

ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?

చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు

3





## సారలమ్మ జాతర కోసం ప్రభుత్వం భారీ సన్నాహాలు

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

సచివాలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ఆదివాసీ ఆరాధనకు ప్రతీకగా నిలిచే సమ్మక్క -సారలమ్మ జాతర ఈ ఏడాది జనవరి 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరుగనుంది” అని వెల్లడించారు. మంత్రి సీతక్క జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ?150 కోట్లు విడుదల చేసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర ఏషియాలోనే అతిపెద్ద ఆదివాసీ ఉత్సవం కావడంతో ప్రపంచం నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని ఆమె గుర్తు చేశారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి

- మిగతా 2లో..

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# హైడ్రా సేవలు ఆదర్శం

కాపాడడంలో దిట్టా అనిపించుకున్నారన్నారు.కోర్టు కేసులను చేదిస్తూ మానసిక ఒత్తిళ్లను తట్టుకొని సమర్థవంతంగా పనిచేయగల ప్రభుత్వ ఉన్నతాధికారులలో హైడ్రా కమిషనర్ ఐజి రంగనాథ్ ప్రధానమైన ఉన్నత అధికారిగా వెలుగొందుతుండడం బహు విశేషం అన్నారు.తను నమ్ముకున్న అధికార సిద్ధాంతం కోసం వ్యక్తిగతంగా అనేక నష్టాలు సంభవించిన వాటిని ఏమాత్రం తన వృత్తి పని భారంపై పడకుండా కఠోరంగా శ్రమించగలరన్నారు.తన సిబ్బందికి సూచనలు ఇస్తూ వాళ్లతో పాటు కుండపోతగా కురిసే వర్షంలో తడుస్తూ కిక్కిరిసిన రవాణా రాకపోకలకు అంతరాయం తొలగిస్తూ ప్రధాన రోడ్లన్నీ నిటారుగా నిలిచిపోయేంత దూకుడు వేగంతో ఏటిలాపారుతున్న వరద నీరు హైదరాబాదును అతలాకుతలం చేయగా తన విశ్వఖ్యాతి పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక్కసారిగా హైదరాబాద్ కు ఆయువు పట్టును అందించే విధంగా హైదరాబాదును సురక్షితంగా రక్షించగలిగారన్నారు.వర్షపు నీటిమట్టంతో మునిగిపోయిన అనేక ప్రాంతాలను సురక్షితముగా రక్షించి కాపాడగలిగారన్నారు.తనపై క్షేత్రస్థాయి విమర్శలు కురిపిస్తున్న విమర్శకులకు తన పనితనం విలువతోనే సమాధానం చెప్పాలనే దృఢమైన విశ్వాసాన్ని కనపరుస్తున్న హైడ్రా కమీషనర్ రాజకీయ నాయకులు, ప్రభుత్వం ఉన్నతాధికారులు,ప్రజా సేవకులు చేయవలసిన పనులన్నీ తను ఒక్కరే నిర్వర్తిస్తున్న తీరు సమాజం విశ్వఖ్యాతి మూలాలను కాపాడుతున్న వీరత్వాన్ని ప్రదర్శిస్తున్న అధికారిగా తనకు తానే సాటి అని మరోసారి నిరూపించుకుంటున్నారన్నారు.ఏలాంటి ఉన్నతాధికారికైనా సేవ చేయాలి అనే మనోభావన హృదయపూర్వకంగా కలగాలి గాని బలవంతంగా ప్రోత్బలంగా అయిష్టంగా కలగకూడదన్నారు.అన్నింటిని మించి అద్భుతాలు సృష్టించాలనుకునే అధికారి అధికారత్వం పట్ల నిగూఢమైన నిబద్ధతను కనపరుస్తూ ఎదుర్కోవలసిన సమస్యల పట్ల అనునిత్యం ప్రణాళికలు వేసుకోవాలన్నారు.పరిజ్ఞానవంతుడైన ఐజి రంగనాథ్ హైడ్రా కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి నేటి వరకు వేలకోట్ల ప్రభుత్వాస్తులను కాపాడుతూ హైదరాబాద్ ప్రాంతాన్ని సురక్షితం వైపు నడిపిస్తున్నారన్నారు.ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి కానీ సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా సంస్థను నిర్మిస్తున్న సమయంలో కత్తి మీద సాములాంటి నిర్ణయాన్ని ఎంచుకొని 30 సంవత్సరాల ముందు చూపును హైడ్రా రూపంలో కనపరచి నిర్మించారన్నారన్నారు.అలాంటి సంస్థకు భూ వివాదాలపై బలమైన పట్టున్న పోలీస్ అధికారిని కమీషనర్ గా నియమించడం మరొక విశ్వ ప్రయత్నమన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తనపై పెట్టుకున్న నమ్మకాన్ని మూడింతలు రెట్టింపు విశ్వాసంతో విధుల పట్ల పనితనం పట్ల ప్రజాసేవ పట్ల అంకితభావం పట్ల హైదరాబాద్ను పరిరక్షించడం పట్ల చెరువులను పునరుద్ధరించడం పట్ల కబ్జాలు చేయబడిన ప్రాంతాలను రక్షించడం పట్ల హైదరాబాద్లో పేరుకుపోయిన లోతైన భూవివాదాలను చిక్కుముడులుగా ఉన్న సమస్యలను సైతం విప్పుకుంటూ తనేదైతే చేయదలిచారో దాన్ని చేయడం కోసం ఎక్కడ రాజీ పడకుండా హైదరాబాద్ ప్రాంతాన్ని అద్భుతంగా రక్షించగలుగుతున్నారన్నారు.రాజకీయ వివాదాలకు రాజకీయ విమర్శలకు అధికార వివాదాలకు అధికార విమర్శలకు ఏమాత్రం తావివ్వకుండా తన గురి తన ప్రయత్నం హైడ్రాను ఆకాశమంత ఎత్తుకు చేర్చాలనే ముమ్మర ప్రయత్నాన్ని మాత్రం ఎక్కడ తగ్గకుండా ముందుకు నడిపిస్తున్నారన్నారు.హైదరాబాదులో నిర్మించబడిన హైడ్రా రాష్ట్రవ్యాప్తంగా ఉంటున్నటువంటి చెరువుల కబ్జాలు భూ సమస్యల పట్ల ప్రభుత్వ భూ సమస్యల పట్ల దేవాదాయ శాఖ భూ సమస్యల పట్ల ప్రభుత్వ భూముల సమస్య పట్ల విశ్వవిద్యాలయాల భూముల కబ్జాల పట్ల చేరవేయబడుతున్న వినతి పత్రాలను సైతం చేదిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బలగాలను రంగంలోనికి దింపుతూ సమస్యలు సృష్టిస్తున్న వ్యక్తులు శక్తులు అధికారమా ప్రతిపక్షమా అనే భేదం లేకుండా మక్కీలు విరగ్గొట్టడానికి కూడా వెనకాడకుండా తెలంగాణ సమాజానికి రక్షణ కర్తగా తెలంగాణ భూ సమస్యల పట్ల పరిరక్షణ కర్తగా వ్యవహరిస్తున్నారన్నారు.యావత్ రెవెన్యూ శాఖ చేయలేనటువంటి అద్భుతమైన పనులను ఐజి రంగనాథ్ చేసి చూపిస్తుండడం తెలంగాణ ప్రజలు జేజేలు కొడుతుండగా రాజకీయ ప్రజాప్రతినిధులు బెంబేత్తిపోతున్నారన్నారు.ఒక రకంగా చెప్పాలంటే హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రతిపాదనను ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు జడుసుకున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఒకే ఒక్క ప్రకటనతో జిల్లాల వారీగా రాష్ట్రమంతా హైడ్రాస్ సేవలు కొనసాగిస్తూన్నారన్నారు. హైడ్రా చేస్తున్న సేవల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి హైడ్రా కమిషనర్ ఐజి రంగనాథ్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ హైడ్రా సిబ్బంది ఆరోగ్యాల పట్ల ఎప్పటికప్పుడు తగినటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు.తనపై నమ్మకం పెడితే ఎంతటి అద్భుతమైన ఫలితాలను సాధించి పెట్టగలరో ఇట్టే తెలుపగల విశాల పరిజ్ఞానవంతుడైన ఐజీ రంగనాథ్ హైడ్రా సేవలపై అందరి దృష్టి మళ్లించబడే విధంగా ఒక్కడై సాగుతూ యుద్ధ ప్రాతిపదికన హైదరాబాద్ రక్షణ బాధ్యతను తన భుజస్కాంతాలపై వేసుకొని అందరినీ మెప్పిస్తూ అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. యద్భావం తద్భావన అనే సూక్తిని అచ్చు గుద్దినట్లు పాటించే ప్రభుత్వ ఉన్నత అధికారులలో ఐజి రంగనాథ్ ఆదర్శవంతంగా నిలుస్తున్నారన్నారు.తన నడవడిక తన ముందుచూపు తన విశ్వాసం తన లోతైన దృఢత్వం కేవలం హైదరాబాద్ రక్షణకే పరిమితమయ్యే విధంగా హైదరాబాద్ ప్రాంతాన్ని కాపాడుతూ హైదరాబాద్ ప్రజలకు రక్షణగా నిలుస్తూ ప్రభుత్వాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టడం కోసం విశ్వ ప్రయత్నాలను వీలైనంత సునాయాసంగా చేసి చూపిస్తున్నారన్నారు.కబ్జాలు చేయబడుతున్న చెరువులను కాపాడడంలో ఎంతో శక్తియుక్తుల్ని పెడుతున్నారన్నారు.చెరువులు కబ్జాలు కాకుండా పరిరక్షించడంలో ప్రత్యేక శ్రద్ధను కనపరుస్తున్నారన్నారు.నీట మునిగిన రోడ్లన్నీటిని వెతికి మరీ రక్షిస్తున్నారన్నారు.వాహనాల రద్దీకి సృష్టించబడ్డ అడ్డంకులన్నీ ఒక్కసారిగా తొలగించారన్నారు.హైడ్రా కమీషనర్ ఐజి రంగనాథ్ సేవకుడా నాయకుడా అధికార అన్నింటిని కలిపితే తానై నడిపిస్తున్నారా అనే బలమైన చర్చలు ప్రజా ఆధరణను బట్టి తేలిపోతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ఒక అద్భుతం సృష్టించబడినదని అదే హైడ్రాగా అభివర్ణించారు.హైడ్రా దూకుడు హైడ్రా వేగం హైడ్రా ఎదుగుదల అంతా ప్రజాసేవకే అంకితమని భావించాలన్నారు.విలువైన నిర్ణయాలతో హైడ్రా విశిష్టతను పెంచుతున్న హైదరాబాద్ కమిషనర్ కు అత్యంత ప్రజాదారణ లభిస్తుండడం గొప్ప విశేషంగా భావించాలన్నారు.ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్న ఉన్నతాధికారులు ఎన్నైతే అద్భుతాలు సృష్టించగలరో వాటికి సమానంగా హైడ్రాసేవలు అందించబడడం గొప్పతనంగా పరిగణించాలన్నారు.కిక్కిరిసిన వర్షానికి ప్రమాదంలో పడిపోయిన హైదరాబాద్ను పరిరక్షించడం అనే విషయం ఎంతో గొప్పది అన్నారు.దేశం నలువైపులా హైడ్రా విజృంభన గూర్చి విస్తృతమైన చర్చ కొనసాగుతుందన్నారు.ప్రపంచ దేశాల్లోని తెలుగు ప్రజలందరూ హైడ్రా విశ్వఖ్యాతి గురించి గొప్పగా చర్చించుకుంటున్నారన్నారు.వ్యవస్థల మార్పుకు వ్యక్తిత్వం కలిగిన అధికారులు నేటి దినాల్లో ఎంతో అవసరమని అలాంటి అధికారిగా ఐజి ఏవి రంగనాథ్ అన్నింటిని తట్టుకొని హైడ్రా సంస్థను సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతూ పని చేయగల సమర్థతను కనపరుస్తుండడం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గొప్ప ఆదరణ లభించినట్లుగా హైదరాబాద్ ప్రాంతానికి ప్రభుత్వం తరపున మిషనరీ సేవకుడు ప్రభుత్వ ఉన్నత అధికారి రూపంలో లభించినట్లుగా హైడ్రా గొప్పతనాన్ని ప్రజలు ఆస్వాదిస్తున్నారన్నారు.

# కలం గౌరవం ప్రతిష్టాత్మకం




**సమాజ నిర్మాణానికి చక్కని ఉదాహరణుడు**
**అరుదైన గౌరవానికి సంపూర్ణ అర్హుడు**
**జై భీమ్ సంస్థల చైర్మన్**
**పత్రికా రంగానికి పదునైన సేవలు అందిస్తున్నారు**
**సమాజాన్ని ప్రభావితం చేస్తున్నందునే**
**అవార్డుకు ఎన్నికయ్యారు**
**వ్యక్తిగత అవార్డులు గౌరవంతో**
**పాటు బాధ్యతను పెంచుతాయి**
**ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్స్ 2025లో బెస్ట్ జర్నలిస్ట్**
**అవార్డు డాక్టర్ బరిగెల శివకు ఘన సన్మానం**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

సామాజిక న్యాయం కోసం అట్టడుగు వర్గాల స్వరాన్ని బలంగా వినిపిస్తూ,ప్రజా సమస్యలను ధైర్యంగా ముందుకు తెచ్చినందుకు జై భీమ్ టీవీ ఫౌండర్ ,ఛైర్మన్ డాక్టర్ బరిగెల శివకు ప్రతిష్టాత్మకమైన ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ అవార్డ్స్ 2025లో బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు లభించింది. ఆగస్టు 21న టి-హబ్, హైదరాబాద్లో జరిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని గుర్థింపూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సినీహీరో రాజేంద్రప్రసాద్,మధవి లత, పాక రమేష్ చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక, భాషా, సాంస్కృతిక శాఖ, మహిళా,శిశు సంక్షేమ శాఖల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.అవార్డు అందుకున్న సందర్భంలో డాక్టర్ శివ మాట్లాడుతూ “జర్నలిజం అంటే కేవలం వార్తలు చెప్పడం మాత్రమే కాదు, సమాజంలో న్యాయం లేని చోట ధైర్యంగా మాట చెప్పే వేదిక. ఈ అవార్డు వ్యక్తిగతంగా నాకు లభించిన గౌరవం కాదు, అట్టడుగు వర్గాల తరఫున వచ్చిన గౌరవం” అని అన్నారు.మన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడం కోసం స్థాయిని మించిన శక్తిని ప్రదర్శించాలన్నారు.జర్నలిజం అనేది నేలపై పరిచిన ముండ్ల పొదలు లాంటిదిన్నారు.దానిపై పాదరక్షలు లేకుండా నడిస్తే ఎంత ప్రమాదమో జర్నలిజాన్ని నిజాయితీగా కొనసాగించకపోతే అంతే ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. నిజజీవితంలో చాలామంది వ్యక్తులు ఉన్నతమైన అవార్డులను అందుకోవడం షరా మామూలైనప్పటికీ కష్టంతో కూడుకున్న బాధతో కూడుకున్న వేదనతో కూడుకున్న శ్రమలతో కూడుకున్న ఇబ్బందులతో కూడుకున్న పోరాటాలతో కూడుకున్న ఉద్యమాలతో కూడుకున్న దాడులతో కూడుకున్న సమస్యలను ఒంటరిగా పోరాడుతూ శక్తివంచన లేకుండా కృషి చేయగల సమర్థులకు ఏ చిన్న అవార్డు దక్కిన ఎంతో గొప్ప అనుభూతిని కలిగిస్తాయన్నారు. శ్రమను నమ్ముకున్నోల్లు ఎక్కడా ఊడిపోరన్నారు.కష్టాలు మనిషి జీవితంలో వెంటాడుతున్నాయంటే వాళ్లను చాలా దృఢంగా సిద్ధపరచడానికేన్నారు.నాకు దక్కిన ఈ గౌరవం అంబేద్కర్ వాసుల గొప్పతనమేనన్నారు. సాధించింది చాలా తక్కువ సాదించాల్సింది ఎంతో ఉందని చెబుతూ జర్నలిజం పరిజ్ఞానం సమస్యల పరిరక్షణ కోసం మాత్రమే పదును పెట్టాలని సూచించారు.జై భీమ్ అనే పదంలోనే జయం దాగుందని ఆ జయం వెనకాల ఎంతో మనోవేదన తో కూడిన కఠోర శ్రమ ఉంటుందని ఆ శ్రమను ఎప్పుడు ఆస్వాదిస్తూ ఎల్లవేళలా కలం పట్టిన కష్టజీవిలా సమాజా భాగోగుల కొరకు సమాజ నిర్మాణం కొరకు అణగారిన ప్రజలకు చేయూతనివ్వడం కొరకు శ్రమించి కష్టించి ఎలాంటి ఫలితాలను ఆశించకుండా ధైర్యంగా పోరాటాలు చేయగలనని మాత్రం సగర్వంగా చెప్పగలనన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని డాక్టర్ శివను అభినందించారు. ఆయన కృషి జర్నలిజం రంగానికే కాకుండా ప్రజాస్వామ్య విలువలకు ఒక కొత్త బలం చేకూర్చిందని వక్తలు ప్రశంసించారు.

## సినీ హీరో అక్కినేని నాగచైతన్యకి వీడ్కోలు పలికిన అంజూరు చక్రధర్

జై భీమ్ (శ్రీకాళహస్తి - ప్రతినిధి):



తిరుమల తిరుపతి శ్రీ కలియుగ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ఈరోజు హైదరాబాద్కు ప్రయాణం అవుతున్న సినీ హీరో యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్యని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి, అంజూరు చక్రధర్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి వీడ్కోలు పలికారు.

## సారలమ్మ జాతర కోసం ప్రభుత్వం భారీ సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యంగా,జంపన్న వాగు నుంచి ఊరి వరకు డివైడర్లతో కూడిన డబుల్ రోడ్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు.అంతేకాకుండా, 29 ఎకరాల దేవాదాయ శాఖ భూమిలో “స్మృతి వనం” ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. “జాతరలో పాల్గొనే భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడం మా ప్రధాన ధ్యేయం. సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతరను రాష్ట్ర ప్రతిష్టకు తగినట్టుగా నిర్వహిస్తాము” అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

## మాదిగ ఉపకులాల సమ స్యలు పరిష్కరించాలి

**మంత్రికి వినతిపత్రం ఇచ్చిన మాదిగ ఉప కులాల బాధ్యులు**



హైదరాబాద్ జై భీమ్ న్యూస్:

తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సాంఘిక సంక్షేమ,గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కి మాదిగ, మాదిగ ఉపకులాల కృతజ్ఞతలు తెలిపాయి. గచ్చిబౌలిలోని లిడ్ క్యాప్ టీజీఎల్ఐపిసి భూములలో యూనిట్ మాల్ ఇతరులకు పెట్రోల్ బంక్ లీజు కొరకు తేది 18 ఆగస్టు 2025 నాడు జీవో ఆర్టి నెం 137 ఇచ్చిన 33 సంవత్సరాల లీజును మాదిగ మేధావుల ఫోరం, తెలంగాణ రాష్ట్ర చర్మకారుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి దృష్టికి తీసుకోవాల్సిన వెంటనే మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ వహించి తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో, చీఫ్ సెక్రటరీతో మాట్లాడి ఫిర్యాదు చేసిన 12 గంటల లోపే ఫోన్లో మాట్లాడి 137 జీఓ ను రద్దు చేయించినందుకు యూనిట్ మాల్ కట్టడాలను వెనక్కి తీసుకున్న విషయం గౌరవ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మేధావుల ఫోరం అధ్యక్షులు డా. ఆరేపల్లి రాజేందర్ కు టెలిఫోన్ ద్వారా చెప్పినందుకు మాదిగ సమాజం కృతజ్ఞతలు తెలియజేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగ, మాదిగ ఉపకులాలకి నేనుండగా అన్యాయం జరగకూడదని ఇకముందు కూడా జరగదని నేను మీ మంత్రిగా నాకు కాంగ్రెస్ పార్టీ అదినేత రాహుల్ గాంధీ, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు అవకాశం కల్పించారని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ వారసులుగా నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని భవిష్యత్తులో మాదిగల కెలాంటి అన్యాయం జరిగిన నా దృష్టికి తీసుకువస్తే ముఖ్యమంత్రి గారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డా. ఆరేపల్లి రాజేందర్ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన దృష్టికి తీసుకు వెళ్లిన విషయాన్ని వెంటనే మంత్రి శ్రీధర్ బాబుతో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శ్రీ రామకృష్ణ ఐఎఎస్ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ శు సంజయ్ కుమార్ ఐఎఎస్ తో మాట్లాడి ఒప్పించినందుకు గౌరవ మంత్రివర్యులకు మాదిగ,మాదిగ ఉప కులాలు కృతజ్ఞతలు తెలిపారు .జీవోలను రద్దు చేయించడానికి ఒప్పించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మాదిగ మేధాలు ఫోరం, తెలంగాణ రాష్ట్ర చర్మకారుల జేఏసీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.మాదిగ మాదిగ ఉప కులాలు గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం ముఖ్య సలహాదారులు పల్లెల వీరస్వామి ఉపాధ్యక్షులు సాయిబాబా, తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ కన్వీనర్ మొలుగు రాజు , జాన్ సెక్రటరీ జాన్ దర్శనం ట్రెజరర్ గుమ్మడి సతీష్ , మిక్కీ ప్రెసిడెంట్ సుంచు రాజ్ కుమార్ , జనరల్ సెక్రటరీ బక్క నరసింహ ట్రెజరర్ సత్యేంద్ర , వంశీ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు ఎస్‌బిఐలో లక్కీ భాష్కర్ తరహా మోసం

మంచిర్యాల,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్) :

లక్కీ భాస్కర్ మూవీ తరహాలో చెన్నూరు ఎస్బీఐ బ్యాంక్ క్యాషియర్ లక్కీ భాస్కర్ లాగ మారి రూ. 80 లక్షల నగదు, రూ. 2 కోట్లు- విలువ చేసే గోల్డ్ తో జంపయ్యాడు. ఈ ఘటన మంచిర్యాల చెన్నూరు లోని ఎస్ బీ ఐ బ్రాంచి 2 బ్యాంక్ లో చోటుచేసుకుంది. విషయం బయటకు పొక్కడంతో అధికారులు విచారణ చేపట్టారు. చెన్నూరు పట్టణంలోని ఎస్బీఐ బ్యాంక్ బ్రాంచ్ 2 లో అవకతవకలు జరిగినట్లుగా గుర్తించారు.. గత నెల నుంచి లాకర్ తాళాలు తనవద్దే పెట్టుకున్న బ్యాంకు క్యాషియర్ నరిగె రవీందర్.. ఉదయం నుండి బ్యాంకును లోపల నుండి మూసి వేసి పోలీసులు, బ్యాంక్ అధికారులు విచారణ చేపట్టారు. క్యాషియర్, బ్యాంక్ మేనేజర్ పాత్ర ఉన్నట్లు- గుర్తించారు. ఆడిట్ కొనసాగుతున్నట్లు- సమాచారం.

# సంపాదకీయం

## బీహార్ ఓట్ల తొలగింపు ఒక్కటే సమస్యా ?

కొత్త పార్లమెంట్ భవనం అందుబాటులోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తోంది. కొత్త భవనంలో పాత విధానాలతోనే కార్యక్రమాలు సాగాయి. సరైన చర్చలకు ఆస్కారం కలగడం లేదు. వానాకాలం సమావేశాలు కూడా యథాలాపంగా సాగాయి. బీహార్ ఓట్ల గొడవతో విపక్షాలు సమస్యలపై చర్చకు పూనుకోలేదు. రాజకీయంగా లబ్ది పొందే క్రమంలో దీనిపై రగడ చేస్తూనే ఉన్నారు. ఇకపోతే రాజకీయ నాయకుల నేరచరిత్రకు సంబంధించిన బిల్లు బుధవారం పార్లమెంట్ ముందుకు వచ్చింది. పదవిలో ఉంటూ ఏదైనా నేరాల్లో ఇరుక్కుని జైలు పాలయితే ఎంతటి పదవిలో ఉన్నా, అది ఉద్వాసన జరిగేలా ఓ చట్టం తీసుకుని వచ్చారు. ఇది అందరికీ సంబంధించినదే. కానీ విపక్షాలు దీనిని కూడా తప్పు పట్టాయి. అంటే రాజకీయ నేతలు నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అన్నది అర్థంకావడం లేదు. చట్టం ఎవరికైనా ఒక్కటే. దీనిపై చర్చించడంలో విపక్షాలు విఫలం అయ్యాయి. బీహార్ ఒక్కటే దేశ సమస్య కాదు. అందుకే గత జూలై 21న సమావేశాలు ప్రారంభం కాగా ఇప్పడి వరకు పెద్దగా చర్చలు సాగలేదు. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలు వారికి కానరావడం లేదు. ప్రధాన సమస్యలపైనా చర్చ చేయలేదు. ఓ రకంగా చెప్పాలంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టాక చరిత్ర సృష్టించే నిర్ణయాలు తీసుకుంటుందని ఆశించారు. కానీ అలాంటి దేమీ కనిపించలేదు. మూడోదఫాలో మరింత సమర్థంగా, మరింత ఉత్సాహంగా పనిచేస్తానన్న మోడీ వచనాలు ఎక్కడా ప్రతిఫలించడంలేదు. దేశంలో అభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాలు సాగుతున్నాయన్న నమ్మకం కలిగించలేకపోయారు. ప్రజల సమస్యలను విస్తృతంగా చర్చించాలి. ఇందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వడం ద్వారా సమస్యలపై చర్చ జరిపి ఉంటే బాగుండేది. దేశంలో ప్రస్తుత రాజకీయ వ్యవస్థ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. పటిష్టమైన ఎన్నికల విధానం కూడా అవసరం ఉంది. ఇవన్నీ చర్చించడం ద్వారా నవ భారతానికి శ్రీకారం చుట్టాలి. 370 ఆర్టికల్‌ను రద్ద చేయడం లాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న మోడీ ప్రభుత్వానికి ఈ నిర్ణయాలు ఏమంత పెద్దవి కాక పోవచ్చు. గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా ఆదర్శ రాజకీయాల కు శ్రీకారం చుట్టాలి. విపక్షాలు కూడా ఉపన్యాసాలకు, రాజకీయ వ్యాఖ్యలకు అలవాటు పడ్డారు. కేవలం బీహార్‌పై వాయిదా తీర్మానం చర్చించాలన్న ధోరణిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మరచారు. అందువల్ల సమస్యలను గుర్తించి చర్చించాలన్న ఆలోచన లేకుండా సాగుతున్నారు. దీనిపై గందరగోళం సృష్టించడం ద్వారా తాము విజయం సాధించామని భావిస్తున్నారు. అధికారం యావలో కాంగ్రెస్ ఇలాంటి చెత్త నిర్ణయాలు సాగిస్తోంది. బీహార్ వ్యవహారం బీహార్లో చర్చించాలి. అక్కడే తేల్చుకోవాలి. లేదా ప్రశ్న రూపంలో పార్లమెంటులో చర్చకు రావాలి. ఇకపోతే దేశహితం కోసం మరిన్ని కఠిన చట్టాలను రూపొందించాలి. చర్చల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి. ఎన్నికల్లో అక్రమాలు నిరోధించేలా నిర్ణయాలు రావాలి. ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా చూడాలి. వారు అప్పుల్లో కూరుకుపోకుండా బతికేలా నిర్ణయాలు ఉండాలి. కానీ అలాంటి ప్రయత్నాలు కానరావడం లేదు. అలాగే పార్లమెంట్ సీట్ల సంఖ్యను పెంచడం... గవర్నర్ వ్యవస్థను రద్దు చేయడం కూడా అత్యావశ్యకమే. గవర్నర్ వ్యవస్థ ఈ మధ్యకాలంలో రాజకీయాంగా దుమారం రేపుతోంది. అలాగే ఖజానాపైనా భారీగా భారం పడుతోంది. గవర్నర్ వ్యవస్థలేని రాజ్యాలను నడుపుకోవాల్సి ఉంది. అలాగే ఎప్పుడో 50 ఏళ్ల క్రితం ఉన్న జనాభాకు అనుగుణంగా పార్లమెంట్ సీట్లు ఉన్నాయి. 542 సీట్లతోనే కొనసాగిస్తున్నాం. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభలతో పాటు, అసెంబ్లీల్లో సీట్ల సంఖ్య పెరగాల్సి ఉంది. వాటిని ప్రస్తుత జనాభాకు అనుగుణంగా పెంచుకోవాల్సిందే. కనీసం వేయి సీట్లు ఉంటేనే ఇప్పుడున్న జనాభాకు తగిన ప్రాతినిధ్యం దక్కదు. 140కోట్లు ఉన్న జనాభాకు అనగుణంగా పార్లమెంట్ సీట్లను పెంచుకోవాలి. అలాగే దేశానికి అనవసర వ్యవస్థగా ఉన్న గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి. పంచాయితీల్లో ఎంపిటిసిలు,జడ్పీటీసిల వ్యవస్థను ఎత్తేయాలి. పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను దేశ, రాష్ట్రాల జనాభాకు అనుగుణంగా పునర్వ్యవ స్థీకరణ జరగాలి. ఒకేదేశం, ఒకే చట్టం కోసం కసరత్తు జరుగుతున్న వేళ ఇలాంటి కీలక నిర్ణయాలు కూడా జరగాలి. ఇలాంటి అంశాలపై పార్లమెంటులో చర్చించివుంటే బాగుండేది. ఇకపోతే ఎపిలో కాకినాడను అనుకుని ఉన్న యానాంను పాండిచ్చేరిలో కాకుండా ఎపిలో విలీనం చేయడంపై ఇంతవరకు ఏ ఒక్కరూ ఎక్కడా ప్రస్తావించడం లేదు. దీంతో ప్రజలకు కూడా పాలనా కేంద్రం దగ్గర కాగలదు. దీనిపై పాలకులు ఎందుకనో డిమాండ్ చేయడం లేదు. ఇలాంటి వాటిని చర్చిస్తే మంచిది. ఇందుకోసం పార్లమెంటులో చర్చించాలి. వ్యవస్థల ద్వారా మేలు జరగాలి. ఉపయోగం కలగాలి. అంతేకానీ గుదిబండగా మారరాదు. అలాగే ఆర్థిక భారంగా కూడా మారరాదు. ఇప్పుడు ఎన్నికల సంస్కరణలతో పాటు రాజకీయ వ్యవస్థల పైనా విచారణ జరగాలి. గవర్నర్లు బిల్లుల తొక్కి పెట్టడంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి వాటిని కూడా చర్చించాలి. అమిత్ షా ప్రవేశ పెట్టిన బిల్లులపైనా విపక్షాలు చర్చించాలి. తప్పులుంటే నిలదీయాలి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించడం తగదు. అప్పుడే పార్లమెంట్ ఔన్నత్యం నిలుస్తుంది. అంతేగానీ తమకు అనుకూలంగా లని విషయాలపై అల్లరి చేయడం ద్వారా ప్రజలను అవమానపర్చరాదు.

## కాంగ్రెస్ గురించి ఏం తెలుసని మాట్లాడుతున్నావ్

**యూరియా ఎవరు ఇస్తారో కూడా తెలియదా**

**కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఇచ్చిన పార్టీ నీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా..అంటూ కెటిఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని డర్టీ పార్టీ అని మాట్లాడడం కేటీఆర్ అహంకారానికి నిదర్శనం.. అన్నారు. నీ తండ్రిని అడుగు మా పార్టీ గురించి చెప్తాడు.. నీ తండ్రి కేసిఆర్, నువ్వు నీ కుటుంబం తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూప్ ఫోటో దిగింది మర్చిపోయారా..అని నిలదీసారు. మా పార్టీ పెట్టిన ఉప రాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది.. సుదర్శన్ రెడ్డి సుప్రీం కోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు.. మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి.. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు.. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బుతో కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్.. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు.. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటు-ంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన నీ చదువు విజ్ఞతకు వదిలేస్తున్న.. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ.. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ.. యూరియా ఎందుకు రావట్లేదో నీకు అంత మాత్రం తెలియదా? అని ప్రశ్నించారు. కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే నువ్వు అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్.. ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఇస్తే దానిపై క్యాబినెట్ లో చర్చించాం.. అవినీతి చేయకుంటే ఢిల్లీ నుండి లాయర్లను తెప్పించి హైకోర్టుకు ఎందుకు వెళ్లారు.. మీ అవినీతి ప్రజల ముందు పెడతాం.. మీకు ఏ శిక్ష వేయాలో ప్రజలే నిర్ణయిస్తారు.. జగదీష్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయికి నేను దిగజారలేదు.. విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఒక్కనాడు మహాత్మగాంధీ యూనివర్సిటీ- కి పోలేదు..నేను ఇప్పుడు లా, ఫార్మసీ కోర్సులు కొత్తగా తెచ్చాను.. ఆయనకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో తేలుస్తాం.. ఉత్తంకుమార్ రెడ్డి గురించి, నా గురించి మాట్లాడేంత స్థాయా మీది కాదు.. నల్గొండకు ఏం చేశామో ప్రజలకు తెలుసు.. త్వరలోనే నీ బాగోతం బయటపడుతుంది అంటూ ఫైర్ అయ్యారు.

# కాళేశ్వరంపై వాడీవేడిగా వాదనలు

**విచారించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్**

**ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..?**

**చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నలు**

**హైదరాబాద్,ఆగస్టు21(జై భీమ్ న్యూస్):**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరఫున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీశ్‌రావు కోరారు. కమిషన్ నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీశ్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీశ్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని ప్రతిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరుపు న్యాయ వాది తెలిపారు. రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ గోష్ కమిషన్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తు వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయ వాది స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని తెలిపారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులో సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీశ్ రావుకు అందించలేదన్న న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీశ్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. కోర్ట్‌కి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయ పడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని ఏజీని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్ లో పెట్టారా..? పిటిషనర్లకు 8కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హై కోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి ఏజీ తెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బి నోటీస్ కాదని కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని ఏజీ తెలిపారు. రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్లో పెట్టలేదని ఏజీ క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినేట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని ఏజీ తెలిపారు. 60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినేట్ ఆమోదించిందని ఏజీ వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినేట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ రేపటికి హై హైకోర్టు వాయిదా వేసింది. ఏజీకి మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు??? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా??? అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా?? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు.

## ప్రశాంతంగా మేడారం జాతర నిర్వహణ

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు**

**దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడి**

**వరంగల్,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్):**

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం 'సమ్మక్క సారలమ్మ' జాతరకు వచ్చే భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పిస్తాం అని పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు- చేస్తాం అని తెలిపారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే జాతర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరిగే మేడారం జాతర కోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.152.96 కోట్లు- కేటాయించింది. తొలి విడత కింద రూ.150 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో మేడారంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్తు, పారిశుద్ధం తదితర మౌలిక సదుపాయాలు భక్తులకు అందుబాటు-లోకి రానున్నాయి. ప్రతి రెండేళ్లకోసారి మేడారంలో సమ్మక్క, సారలమ్మ జాతర జరుగుతుంది.గత ప్రభుత్వం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీ లేదు. తూర్పు నియోజకవర్గంలోని కాలనీలు ముంపుకు గురి కాకుండా ఉండే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వరద కాలువ నిర్మాణం పూర్తయితే వరంగల్ తూర్పు వరద ముంపు గురి కాకుండా ఉంటుంది. వరంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. వరంగల్‌ను ముంపు ప్రాంతాలు లేని నగరంగా మార్చుతాం' అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. కోటి రూపాయల వ్యయంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేశారు.

## ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

**దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స**

**రాజమండ్రి,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్) :**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ- అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## మేట్టూరుకు జలకళ



**చెన్నై,ఆగస్టు21(జై భీమ్ న్యూస్):**

డెల్టా జిల్లాలకు సాగుజలాలను, ప్రజలకు తాగునీటిని అందించే మేట్టూరు జలాశయం ఈ యేడాదిలో ఐదోసారి పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ఆ జలాశయం 16 క్రస్ట్‌గేట్లను తెరచి జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నైరుతి రుతుపవన ప్రభావిత వర్షాల కారణంగా కర్ణాటకలోని కబిని, కృష్ణరాజసాగర్ డ్యాంలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడంతో ఆ డ్యాంల నుంచి విడుదలయ్యే అదనపు జలాలు మేట్టూరు జలాశయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ డ్యాం నుంచి డెల్టా జిల్లాలకు సాగుజలాలను జూన్ 12న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విడుదల చేశారు. ఆ సమయంలో డ్యాంలో ముప్పావుశాతం మేరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఆ తర్వాత జూన్ 29న తొలిసారిగా పూర్తి స్థాయిలో (120 అడుగులు) జలాలతో నిండింది. అటు పిమ్మట జూలై 5న రెండోసారి, జూలై 25న నాలుగోసారి పూర్తిస్థాయిలో నీటిమట్టం నమోదైంది. ఆ తర్వాత రెండువారాలపాటు నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కావేరి నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం భారీగా వర్షాలు కురవడంతో పాటూ కర్ణాటకలోని జలాశయాలలో నీటిమట్టం విపరీతంగా పెరిగింది. దీంతో ఆ డ్యాంల నుంచి భారీ పరిమాణంలో అదనపు జలాలను విడుదల చేయడంతో మేట్టూరు డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మంగళవారం ఈ డ్యాంలో నీటిమట్టం 117.45 అడుగులకు చేరింది. బుధవారం ఉదయం 8గంటలకు నీటిమట్టం 120 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం డ్యాంలోకి 1,08,529 క్యూసెక్కుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి 90 వేల క్యూసెక్కులను చొప్పున జలాలను దిగువకు వదులుతున్నారు. మేట్టూరు డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కావేరి నదిలో ఎవరూ స్నానం చేయకూడదని అధికారులు ఆంక్షలు విధించారు.

## ఉప ఎన్నిక వస్తే ఎదుర్కొంటా:తెల్లం

**భద్రాచలం,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సిద్ధమైట్లు తెలుస్తుంది. సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న స్పీకర్.. 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు- తెలుస్తుంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. జూలై 25వ తేదీన విచారణ చేసిన న్యాయస్థానం మూడు నెలల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కు సూచించింది. ఇక, పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరోసారి చర్చనీయాంశం అయింది. తాజాగా, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇస్తారని అంశంపై చర్చ కొసాగుతుండగా.. ఈ అంశంపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ మాట్లాడుతూ.. తనకు ఎటువంటి నోటీసులు రాలేదన్నారు. భద్రాచలంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధంగానే ఉన్నాను.. అటువంటి పరిస్థితి వస్తుందని అనుకోవటం లేదని పేర్కొన్నారు. భద్రాచలం నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఎంతో అభివృద్ధి చేస్తున్నాను అని ఎమ్మెల్యే వెంకట్రావ్ పేర్కొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# గురుకుల హాస్టల్‌లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలి






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో వసతి, సదుపాయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

గురుకుల హాస్టల్ లో సౌకర్యాలు మెరుగ్గా ఉండాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండ శివారులోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భం గా హాస్టల్లోని డైనింగ్ హాల్, ప్రాంగణం, స్టోర్ రూమ్, తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్ నిర్వహణకు సంబంధించిన పలు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ లో కూరగాయలు, పప్పులు, వంట నూనెలు, తదితర నిత్యావసరాలను కలెక్టర్ తనిఖీ చేసి తాజా కూరగాయలు, నాణ్యమైన వంట పదార్థాలను వంటల్లో వినియోగించాలన్నారు. డైనింగ్, వాష్ ఏరియా ఎప్పుడు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. తరగతి గదులను పరిశీలించిన కలెక్టర్ ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ విద్యార్థులతో మాట్లాడారు. ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ విద్యార్థులతో అన్నారు. దీనిపై పలువురు విద్యార్థులు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పుస్తకాలు కావాలని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పోటీ పరీక్షల పుస్తకాలను అందజేస్తానని అన్నారు. విద్యార్థులలో చాలామంది ఇంజినీరింగ్, వైద్య సీట్లను తప్పనిసరిగా సాధించాలన్నారు. అదేవిధంగా ఆర్ట్ రూంలో విద్యార్థులు వేసిన పెయింటింగ్స్ బాగున్నాయని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి దాసరి ఉమామహేశ్వరి, కాజీపేట తహసీల్దార్ భావ్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సుధాకర్, సంపత్ కుమార్, రవీందర్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, జె. శ్రీనివాస్ , శ్రీనివాస్ రావు, రమేశ్, ప్రభాకర్, కిషన్ రావు, రవీందర్, ప్రభాకర్ , కీర్తి నాగరాజు, నరేందర్ , వెంకటస్వామి గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై పట్టీలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు, నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు సూచించారు.

## సైబర్ నేరస్తుడికి శిక్ష

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్



సైబర్ నేరాలకు అలవాటు పడిన నిందితుడు బిదూర్ మహతో(35), జంతారా జిల్లా, ఝూర?ండ్ రాష్ట్రానికి చెందిన వాడు. ఇతను తరచుగా ఆన్‌లైన్ మోసాలు, చాటింగ్ మోసాలకు పాల్పడుతూ, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. కాకతీయ విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు, సుబేదారి పోలీస్ స్టేషన్‌లో 2 కేసులు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదయ్యాయి. నిందితుడు బిదూర్ మహతో, జూపాక అర్చన అనే వ్యక్తికి ఫోన్ చేసి ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుకు సంబంధించిన అధికారినంటూ , రూ.63,837/- మోసం చేశాడు. బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు తో కేయుసి పోలీసులు కేసు నమోదు ఈ కేసు ఆధారంగా నిందితుడిని పీటీ వారెంట్ మీద కోర్టు హాజరు పరచగా, విచారణ అధికారి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. తదనంతరం, 20-08-2025 న మానినీయులు %×××% అదనపు జేఎఫ్‌సిఎం కోర్టు, హన్మకొండ నిందితుడిని దోషిగా నిర్ధారించి, ఒక సంవత్సరం 29 రోజుల జైలు శిక్షతో పాటు రూ.5,000/- జరిమానా విధించింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సి.ఎస్.బి) ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ఎవరికైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్ లేదా %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. ఇలా ఫిర్యాదు చేయడం ద్వారా కోర్టుల ద్వారా నిందితులకు శిక్షలు విధింపచేయడమే కాకుండా, మోసపోయిన డబ్బును తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నారు.

## మానవ అక్రమరవాణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్**



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

మానవ అక్రమ రవాణా ఒక హీనమైన నేరమని, మనుషులను అమ్మడం లేదా కొనడం లాంటి అనైతిక చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఎ.హెచ్.టి. యూ) ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ హెచ్చరించారు. ఈ నెల 21న మానవ అక్రమ రవాణా విభాగం (ఎ.హెచ్.టి. యూ), వరంగల్ పోలీస్ కమీషనరేట్ వారి ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాల, బీమారం, హన్మకొండ నందు సుమారు 200 మంది విద్యార్తినులకు మానవ అక్రమ రవాణా, బాలల సంక్షేమం పైన అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వచ్చిన మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఎ.హెచ్.టి యూ) ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఇలాంటి కిషోర్ దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే అవకాశం ఉంది గనుక అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఉందని తెలియజేశారు. బాలలు ఏ విషయమైనా తల్లిదండ్రులతో పంచుకునే స్నేహపూర్వక వాతావరణము ఏర్పర్చుకోవాలని , అపరిచితులతో చనువుగా ఉండకూడదని, మొబైల్ వాడకం తగ్గించాలని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడానికి జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని చెప్పినారు. ముఖ్యంగా పిల్లలను భిక్షాటన చేయించడం, మాదకద్రవ్యాల సరాపరకు వాడుకోవడం, బాల కార్మికులుగా మార్చడం, యుక్త వయసులోకి వచ్చిన వారిని అనైతిక చర్యల్లోకి దింపడం, బాల్య వివాహాలు వంటివి మీ దృష్టికి వస్తే 1098 టోల్ - ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. 1098, 100, 1930 టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ అవగహన కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎ.హెచ్.టి. యూ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి,మరియు పీసీ రామారావు, హెూం గార్డ్ పాష, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్


జై భీమ్ న్యూస్ హనుమకొండ

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ శుక్రవారం ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు పెన్షన్, జీపీఎఫ్ అదాలత్, పెన్షన్, జీపీ ఎఫ్ కేసులు, ఖాతాలకు సంబందించిన సమస్యలను చర్చించడానికి, పరిష్కరించడానికి వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.




## ఐనవోలు మల్లన్న ఆలయ నూతన ఈవోగా సుధాకర్

ఐనవోలు (జై భీమ్ న్యూస్)



ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి నూతన గ్రేడ్ 1 కార్యనిర్వాహక అధికారి (ఈవో)గా కందుల సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు.గురువారం సుధాకర్ ను నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఆలయంలో విధులు నిర్వహిస్తున్న అద్దంకి నాగేశ్వరరావును అదనపు బాధ్యతల నుండి తొలగించి,సుధాకర్ కు అదనపు బాధ్యతల కమిషనర్ దేవాదాయ ధర్మదాయ శాఖ హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేశారు.ఆలయానికి ఆలయ ప్రతిష్టకు పూర్వ వైభవన్ని తీసుకురావాలని ప్రజల మనోభావాలకు అనుగుణంగా,భక్తుల మనోభావాలకు అనుకూలంగా దేవాలయం యొక్క దైవభక్తిని పెంపొందించే విధంగా బలోపేతం చేసే విధంగా బాధ్యతలు నెరవేరుస్తారని భక్తులు ఆశిస్తున్నారు. గతంలో దేవాలయంలో అనేక ఇబ్బందులు జరిగినవి వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని కేవలం భక్తిశ్రద్ధలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే విధంగా అధికార యంత్రాంగాన్ని నడిపిస్తారని భక్తులు ఆశిస్తున్నారు.

## సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలా గీతాంబ**




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు. గురువారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్థం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సీనియర్ సిటీజన్స్ సమాజంలో గౌరవప్రదమైన జీవనం గడపడానికి ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలు ఆచరణరూపం దాల్చడానికి డి.ఎల్.ఎస్.ఏ. కృషిచేస్తుందని అన్నారు. ప్రతి కుటుంబంలో వయోవృద్ధులు ఉంటారని, వారిని ఏ విధంగా కూడా ఇబ్బందుల పడనీయకుండా కుటుంబ సభ్యులు చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలుస.సుధీర్ మాట్లాడుతూ వృద్ధులను గౌరవించడం మన ధర్మం, వారికి బ్రతుకు భరోసా కల్పించడం మన ధ్యేయం, వారిని ఆదరించడం మన కర్తవ్యం, వారి పట్ల ప్రేమ చూపడం మనిషి తరం యొక్క నిజమైన నిర్వచనం అని తెలిపారు. సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ "వృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో తగ్గేదిలే..

**అంటున్న మహిళా పోలీస్ నారీమణులు**

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో కేవలం రిసెప్షన్, కంప్యూటర్ ఆపరేటర్లుగా విధులు నిర్వహించే మహిళా పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మహిళలను అన్ని రకాల విధులను అప్పగించడం జరుగుతోంది. ఈ ఇందులో భాగంగా హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా పోలీసులు గత అర్ధరాత్రి స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ మేము అన్ని విధులు నిర్వహిస్తామని తగ్గేదులే... అంటున్నారు మహిళా పోలీసులు.



# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ**

**తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో కొత్త రేషన్ కార్డులు అందించిన మంత్రి. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. గురువారం తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తో బల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్ 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. బిరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు. కరిమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను మంత్రి కొండా సురేఖ మేయర్, కలెక్టర్, కమిషనర్ లతో కలసి అందచేశారు. అనంతరం కరీమాబాద్ ఆదర్శ పరపతి సంఘ భవనంలో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు. సంక్షేమ వసతి గృహాల్లో 40% మెస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా ఈరోజు కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళు తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించాలని మంత్రి కోరారు. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించారని నేడు, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో పేదవారి ఇంటి కలలు సహకారం అవుతున్నాయని కొండ సురేఖ తెలిపారు.నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించగా అర్హులైన అత్యంత పేదవారికి మంజూరు చేయగల వారు ఇల్లు నిర్మించుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా 3500 ఇందిరమ్మ ఇల్లను నిరుపేదవారికి మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న తాను ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి వేచి చూస్తున్న రేషన్ కార్డుల ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సాకారం అయిందన్నారు. ప్రతి రేషన్ కార్డుకు సన్నం బియ్యం ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అర్హత కల లబ్ధిదారులకు 6815 నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసి, 26766 కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూర్పు నియోజకవర్గంలో 2690 కొత్త రేషన్ కార్డులను, రేషన్ కార్డులలో 7592 కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరిగిందని, మీసేవ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పరిశీలన పూర్తయిందని అర్హత గల వారికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనోపకరణాల ద్వారా గుణాత్మక విద్య




**మండల స్థాయి కృత్యమేళాలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి**

**ఉపాధ్యాయులు బోధనలో టిఎల్ఎం ను ఉపయోగించాలి**

**హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి గురువారం హసన్ పర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి బోధనోపకరణాల కృత్యమేళాను సందర్శించారు. 50 పాఠశాలలకు చెందిన 55 మంది ఉపాధ్యాయులు తెలుగు, గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం విషయాలకు సంబంధించిన తమ సొంతంగా తయారు చేసిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. జిల్లా విద్యాధికారి ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధనలో భాగంగా బోధనోపకరణాలను వినియోగించాలి. ఇవి విద్యార్థుల అభ్యాసాన్ని సులభతరం చేస్తాయి. అవగాహన పెంపొందించడమే కాకుండా విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, డి. రవికుమార్, డి. రమాదేవి, లక్ష్మీరాజ్యం మరియు న్యాయనిర్ణేతలుగా జిల్లా డీఆర్పీలు బి. చంద్రయ్య, శ్రీపాల్ రెడ్డి, శ్యాంకుమార్, ఆంజనే దేవి, రామన్న, స్వప్న వ్యవహరించారు. కార్యక్రమ అనంతరం ఉత్తమ 10 బోధనోపకరణాలను జిల్లా స్థాయి బోధనోపకరణాల ప్రదర్శనమేలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి ప్రశంసా పత్రాలను అందజేశారు. పీఎం హసన్ పర్తి బాలికల ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ఆకస్మిక తనిఖీ

**డిఎం హెచ్ ఓ డాక్టర్ ఏ అప్పయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు అనంతసాగర్ , జయగిరి సందర్శించారు. సందర్శనలో భాగంగా టీబీ స్క్రీనింగ్, ఫాలో అప్స్, పి యన్ సి విజిట్స్, హైపర్ టెన్షన్ డయాబెటిస్ తో బాధపడుతున్నటువంటి వ్యక్తులు వివరాలు, మందులు తీసుకుంటున్న వారి వివరాలు, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరాలలో టిడి, ఏఆర్ వి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పిఎన్సి సేవలు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకున్నారు.పి యన్ సివిజిట్లో భాగంగా ఒక బాలింతకు కోతి కరువగా ఆ అమ్మాయికి ఏ ఆర్ వి వ్యాక్సినేషన్ఇప్పించారు. అనంతరం నిర్మాణదశలో ఉన్నఆయుష్మాన్ ఆరోగ్య మందిర భవన స్థల చూడడం జరిగినది, టిజి ఎంఐడిసిడిఈతో మాట్లాడి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి



వైద్యాధికారి డాక్టర్ భార్గవ్ ,పల్లె దవఖాన డాక్టర్లు, సిస్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేద ఉపాధి హామీ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకరన్న, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సుందరయ్య భవన్ (సిపియం) కార్యాలయంలో దళిత బహుజన ఫ్రంట్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో భూమిలేని నిరుపేద ఉపాధి హామీ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అథిదిగా పాల్గొని మాట్లాడుతున్న డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకరన్న, డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, ఎఐకేఎస్ జిల్లా కార్యదర్శి చుక్కన్న, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్,ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్,డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, నాయకులు దుర్గం పుష్పలత, అనిత, మోరే అయిలయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డాను కలసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**వరంగల్ లో సి.జి.హెచ్.ఎస్ వెల్‌నెస్ సెంటర్ ను త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రిని కలసి విజ్ఞప్తి చేసిన ఎంపీ డా. కడియం కావ్య**

**జై భీమ్ న్యూస్ న్యూ ఢిల్లీ**



కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి. నడ్డాను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్‌లో ఇప్పటికే ఆమోదం పొందిన సి. జి.హెచ్.ఎస్. వెల్‌నెస్ సెంటర్ ను త్వరితగతిన ప్రారంభించాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి ఎంపీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్‌లో వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారని, వరంగల్ లో సి.జి. హెచ్. ఎస్. సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు హైదరాబాద్ లేదా ఇతర నగరాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వస్తోందని తెలిపారు. ఇది వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రమంత్రికి వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే వరంగల్‌లో సి.జి. హెచ్.ఎస్. సెంటర్‌కు ఆమోదం తెలిపిందని, కానీ ఇంకా ప్రారంభం కానందు వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు నష్టపోతున్నారని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. వెంటనే వరంగల్ సి.జి.హెచ్. ఎస్. లో వైద్య సిబ్బంది నియామకం చేపట్టి, శాశ్వత భవనం కేటాయించి సెంటర్‌ను ప్రారంభించాలని ఎంపీ కేంద్ర మంత్రి జె.పి. నడ్డాను కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి జె.పి నడ్డా వరంగల్ లో సి. జి.హెచ్.ఎస్ ఏర్పాటుకు కృషి చేస్తానని వెల్లడించారు.

# స్వర్గీయ గోపినాథ్ గారి సేవలు ప్రజలు మరువరు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మోతీ నగర్, రెహ్మాత్ నగర్ డివిజన్ల పార్టీ ఇంచార్జ్ దాస్యం వినయ్ భాస్కర్. రెహ్మాత్ నగర్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యులతో కలిసి స్వర్గీయ గోపినాథ్ కుటుంబ సభ్యులను ఆయన గురువారం రోజున హైదరాబాద్ లోని వారి స్వగృహం వద్ద కలిశారు. జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ అకాల మరణం పై సంతాపం తెలిపారు. గోపినాథ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెహ్మాత్ నగర్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యులతో దాస్యం వినయ్ భాస్కర్ గోపినాథ్ సతీమణి సునీత మాట్లాడారు. జూబ్లీహిల్స్ ప్రజలకు అందుబాటులో ఉందామని అన్నారు. పార్టీని, నాయకత్వాన్ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో పటిష్టం చేసేందుకు ఉమ్మడిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కష్ట కాలంలో అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దామని అన్నారు. స్థానిక సమస్యలు, కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిద్దామని తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ మాత్రమే తెలంగాణ ప్రజల ప్రయోజనాలను నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరం వర్షాలకు అతలాకుతలం అవుతున్నా పాలకులకు పట్టడం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన గులాబీ జెండా ఎగర వేసేందుకు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కష్టకాలంలో అండగా ఉంటున్న పార్టీ, నాయకులకు సునీత గారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెహ్మాత్ నగర్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యుల పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# యూరియా కొరతతో రైతుల గోస

**మాజీ మంత్రిఎర్రబెల్లికి విన్నవించుకున్న రైతులు**

**మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనాన్ని ఆపి తమ గోడు వెళ్లబోసుకున్న పర్వతగిరి రైతులు**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

పర్వతగిరి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలకు హాజరై అటువైపుగా వెళ్తున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వాహనాన్ని ఆపిన పర్వతగిరి రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్నామని వెళ్లబోసుకోగా వెంటనే స్పందించిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ వరంగల్ కలెక్టర్ కి ఫోన్ చేసి రైతుల బాధలను తెలిపి వారికి తక్షణమే ఎరువులను అందించాలని కోరగా ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కలెక్టర్.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన చికిత్స శిబిరం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కమలాపూర్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక ఎం జె పి బాలుర పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. కమలాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది. రోగులను పరిశీలించి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ రమ్య, ఎంజెపి బాయ్స్ హెడ్మాస్టర్, హెచ్ ఈ ఓ రవీందర్, పి హెచ్ ఎన్ శ్రీమతి లీలావతి, హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణారెడ్డి, హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయగిరి గ్రామపంచాయతీలో కార్మికుడు రేనుకుంట్ల అయిలయ్య ఆకస్మిక మరణం

**ప్రత్యేక అధికారి హరిదాస్యం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుండ్లపెల్లి వెంకన్న గౌడ్, కార్యదర్శి అనగాని రవీందర్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంచాయతీలో గత 20సం.లుగా విధులు నిర్వర్తిస్తున్న రేణుకుంట్ల అయిలయ్య మృతి చెందారు. అతని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ. 10 000/- అందజేశారు. అయిలయ్యకు భార్య ప్రమీల, ముగ్గురు కుమార్తెలున్నారు. ప్రభుత్వం నుండి యాబైలక్షల ఎక్స్ గ్రేసియా చెల్లించి, కుటుంబసభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, రోడ్డున పడ్డ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నుండి డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కారోబార్ శ్రీధర్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల్ల సదానందం, జిల్లా అధ్యక్షులు తగరం శివ,మండల అధ్యక్షులు బండి రమేష్, సాయిని శ్రీధర్, కారోబార్, బిల్ కలెక్టర్ల ఉద్యోగుల(కార్మికుల)సంఘం హసన్ పర్తి మండల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతపై అవగాహనకు కరపత్రం ఆవిష్కరణ

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల హసన్ పర్తి యందు మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతపై కరపత్రఆవిష్కరణ కార్యక్రమము పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 23 సంవత్సరములుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో పరమ పవిత్రమైన పండుగలలో ఒకటైన వినాయక చవితి ప్రకృతి సహజ సిద్ధంగా లభించే మొక్కలు ఆకులతో జరుపుకోవాలని పాశ్చాత్య పోకడలతో మితిమీరిన ఆనందం కోసం రసాయన పూరితమైనప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేస్తున్న విగ్రహాలను పూజిస్తూ చెరువులలో నిమజ్జనం చేయడం వలన చెరువులో నివసించే చేపలు, క్రిమి కీటకాదులు ప్రాణహానికి గురవుతున్నాయి. విషపూరితమైన ఈ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడకుండా మట్టితో చేసిన వినాయక విగ్రహాల తోపండుగను జరుపుకోవాలని ప్రతి సంవత్సరముమట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలు ఉచిత పంపిణీకి జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయిలో పర్యావరణ మిత్ర అవార్డులు తీసుకోవడం జరిగినదని,పర్యావరణ పరిరక్షణకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామంలో మట్టి వినాయక విగ్రహాల ఆవశ్యకతను తెలిపే 1000 కరపత్రంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన న్యాయవాదుల 5 రోజుల శిక్షణా కార్యక్రమం





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉమ్మడి వరంగల్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, జనగామ మరియు మహబూబాబాద్ జిల్లాలకు సంబంధించి ఆయా జిల్లాల న్యాయ సేవా సంస్థలు గుర్తించిన మధ్యవర్తిత్వం యొక్క భావన, సాంకేతికతల పై సాధికారత పొందిన న్యాయవాదుల 5 రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో మీడియేషన్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్, పాలకమండలి అధ్యక్షులు జస్టిస్ కె.లక్ష్మణ్, సభ్యులు జస్టిస్ జె.శ్రీనివాస రావు వర్చువల్ గా, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, సభ్య కార్యదర్శి సి.హెచ్.పంచాక్షరి ప్రత్యేకంగా పాల్గొనడం జరిగింది. శిక్షణ పొందిన న్యాయవాదులకు సభ్య కార్యదర్శి సిహెచ్ పంచాక్షరి, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, డాక్టర్ కె.పట్టాభిరామ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఉమ్మడి జిల్లా కోర్టులోని టెన్ కోర్టు కాంప్లెక్స్, కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ ముగింపు సమావేశంలో (వర్చువల్ విధానంలో) జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ జె శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శిక్షణ పొందిన న్యాయవాదులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనుభవం, నైపుణ్యం గల ట్రైనర్లు న్యాయవాదులకు మెలకువలు నేర్పించారని భావిస్తున్నాం. మధ్యవర్తిత్వం వివాదాలను పరిష్కరించడానికి అవకాశాలను అందిస్తుంది. మధ్యవర్తిత్వం ద్వారా చాలా ఉపయోగం ఉంది. మధ్యవర్తిత్వం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుంది మరియు పార్టీల మధ్య శాంతి మరియు సామరస్యాన్ని తెస్తుంది. ఇది కక్షిదారులకు చాలా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ 40 గంటల శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న మెళకువలు, నైపుణ్యాలు ప్రజలకు, కక్షిదారులకు మేలు కలుగుటలో ఉపయోగపడాలని న్యాయమూర్తులు కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, డాక్టర్ కె. పట్టాభిరామా రావు ఇతర జిల్లా న్యాయమూర్తులు నారాయణ బాబు, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమా దేశ్ పాండే, ఇతర న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేసిన ఈఓ రామల సునీత



**వరంగల్ జై బీ న్యూస్**

శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత గురువారం దేవాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ దేవాలయమ, దేవాలయ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచనలు జారీ చేశారు. అనంతరం దేవాలయ టెండర్ దారులను కూడా పిలిపించి దేవస్థానం నిర్ణయించిన రేట్ల ప్రకారం భక్తులకు విక్రయాలు జరపాలని ఆదేశించారు నిబంధనలను ఉల్లంఘించినట్లయితే దేవాదాయ శాఖ చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# ఏసిబికి చిక్కిన ఆర్మూర్ ఎంవిఐ అధికారి

నిజామాబాద్,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్): ఆర్మూర్ ఎంవీఐ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. వాహనానికి సంబంధించి చెక్‌లిస్ట్‌లో క్లియరెన్స్ కోసం ఎంవీఐ గుర్రం వివేకానంద రెడ్డి ఓ వ్యక్తి నుంచి రూ.25 వేలు డిమాండ్ చేశారు. సదరు వ్యక్తి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం 16 మందితో కూడిన బృందం ఆర్మూర్ ఎంవిఐ కార్యాలయం చుట్టుపక్కల నిఘా ఉంచారు. ఫైళ్లు పెండింగ్ ఉన్న సదరు వ్యక్తి ఎం వి ఐ అధికారి అసిస్టెంట్. తిరుపతి వాహనం యజమానికి 25వేలు అందించాడు. అధికారి అసిస్టెంట్ ఎంవీఐకి లంచం ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. గతంలో ఏవైనా అవకతవకలు జరిగాయని పరిశీలించిన తర్వాత ఎంవిఐ అధికారి ఇంట్లో, బంధువుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. అధికారుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# వరంగల్ లో గ్రామీణ యువత, ముఖ్యంగా ఎస్సీ యువత కోసం వ్యాపార అవకాశాలు కల్పించాలని పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య

**జై భీమ్ న్యూస్ న్యూఢిల్లీ**



ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న వ్యాపారాలు పెరుగుతున్నాయని, ఇందులో ఎస్సీ యువతకు ఎక్కువ సబ్సిడీలు కల్పించడం వల్ల వారికి వ్యాపారం చేయడం సులభమవుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎస్సీ /ఎస్టీ హబ్ ఉన్న వరంగల్ లో ప్రధాని ఉపాధి కల్పన పథకం ద్వారా యువతకు శిక్షణ, నైపుణ్యాలు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ కొనుగోళ్లలో భాగస్వామ్యం కల్పిస్తే యువత ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సూక్ష్మ, చిన్న,మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ప్రధాని ముద్రా యోజన (పి.ఎం.ఎం.వై) పథకం ద్వారా వడ్డీ లేకుండా 20 లక్షల రూపాయల వరకు రుణాలు లభ్యమవుతున్నాయని తెలిపారు. అయితే, వరంగల్‌లో ఇన్నోవేషన్ కోసం అవసరమైన ఇంక్యుబేషన్ సెంటర్ లేకపోవడంపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య నిరాశ వ్యక్తం చేశారు. వరంగల్ లో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# పనుల జాతర - 2025కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**అధికారులను అదేశించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర - 2025కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 15కోట్ల 61 లక్షల వ్యయంతో 2802 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు. ఫలవనాలు - వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు, పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,పీ డి ఆర్డిఓ మేన శ్రీను, తదితర అధికారులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయండి





**మహా నగర ప్రగతికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

**రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, హన్మకొండ జిల్లాల సమీక్షలో అధికారులకు మంత్రి కొండా సురేఖ దిశానిర్దేశం**

**సమీక్షలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నేహ శబరిష్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,ఉన్నత అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ఇటీవల కురిసిన భారీ వర్షాల పర్యవసానాలపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి లతో కలిసి వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఎంత శాతం వర్షపాతం నమోదయ్యింది, ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు, దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఆయా శాఖలు తీసుకున్న చర్యలు, వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్, ఇప్పటి వరకూ పూర్తయిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, కుడా ఇన్నర్ రింగ్ రోడ్డు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, పనుల పురోగతి, ఆర్వోబీ, ఆర్యుబీ, కొత్త రేషన్ కార్డులు, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎంజీఎం ఆసుపత్రి, నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మార్కెటింగ్, దేవాదాయ శాఖ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖలతో కూలంకషంగా సమీక్షా నిర్వహించి సమర్ధ నిర్వహణకు దిశానిర్దేశం చేశారు. సంబంధిత శాఖల అధికారులు వాటి వివరాలను మంత్రి కొండా సురేఖకు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా చేయాలన్న సంకల్పంతో పని చేయాలన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డిపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి%ా% పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని ఇటీవల ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు సంబంధించి ప్రగతి జరుగుతుందన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.రూ. 4,170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి ఆలయ మాడ వీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జితో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. చారిత్రాత్మకమైన కాకతీయుల కాలంనాటి నిరాదారణకు గురి అయిన దేవాలయాలను పూర్వ వైభవం కల్పించడానికి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని పురావస్తు శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇటీవల జిల్లా వరంగల్ జిల్లా కలెక్టర్ తో తాను పర్యటించి పరిశీలించామని ఆయా ఆలయాలకు కావాల్సిన అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించి వేగవంతంగా భూసేకరణ జరుగుతున్నదని , గత బుధవారం 34 కోట్ల రూపాయలు రైతులకు పరిహారం అందించామని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వరంగల్ బస్ స్టేషన్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్,ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, డబుల్ బెడ్రూం లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. ఐనవోలు మండలంలో ఐదు మూగజీవాలు మృత్యువాత పడ్డాయన్నారు. కంఠాత్మకూరు వాగు ఉధృతి కారణంగా రాకపోకలు ఆగిపోయాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా రోడ్లకు పెద్దగా నష్టం వాటిల్లలేదన్నారు. ఈ సమావేశంలో సాగునీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు, ఎస్ఈ రాంప్రసాద్, కుడా పీవో అజిత్ రెడ్డి, టీజీఐఐసీ, మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, తదితర శాఖల ఉన్నతాధికారులతో పాటు హనుమకొండ వరంగల్ జిల్లాలకు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించినా కొత్తపల్లి తాసిల్దార్ పై చర్యలు చేపట్టాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ**



**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**


కొత్తపల్లి లోని దేవదాయ శాఖ భూమి విషయంలో ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుపై ఏం చర్యలు తీసుకున్నారని తెలుసుకోవడానికి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన మాకు సమాధానం చెప్పకుండా నాయకుల పట్ల దురుసుగా ప్రవర్తించిన తాగుబోతులంటూ పరుష పదజాలంతో మాట్లాడిన కొత్తపల్లి తహసీల్దార్ పై శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఈ భూమి విషయంలో సరైన సమాధానం చెప్పాల్సిన బాధ్యతగల హోదాలో ఉన్న తాసిల్దార్ ప్రజాసంఘాల పట్ల ఇలా ప్రవర్తించడం ఆ పదవికి అవమానకరం ఆమె వ్యవహార శైలి చూస్తే ప్రైవేట్ వ్యక్తుల ప్రలోభాలకు తలంగి భూమి విషయంలో ఈ విధమైన వ్యవహరిస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయి కావున జిల్లా ఆర్డీవో తక్షణమే జోక్యం తీసుకొని ఓ ప్రత్యేక అధికారితో ఈ భూమి విషయంలో అగ్రిమెంట్లు విషయంలో జరుగుతున్న అవకతవకలపై తగు విచారణ జరిపించాలని మాపై దురుసుగా ప్రవర్తించిన కొత్తపల్లి తహసీల్దార్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరఫున కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్ ,రాయి కంటి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు తదితరులున్నారు.

## వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో ఐదోసారి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానల్ ఘనవిజయం

**ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానెల్ కు పట్టం కట్టిన ఖాతాదారులు**

**నమ్మకాన్ని వమ్ము చేయను ఎర్రబెల్లి ప్రదీప్ రావు**

**జై భీమ్ న్యూస్ వరంగల్**



వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల బరిలో 25 మంది క్యాండిడేట్స్ పోటీకి నిలువగా, 12 మంది ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానెల్గా ఏర్పడ్డారు. గత 25 సంవత్సరాలుగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు బ్యాంక్ చైర్మన్ గా విజయం సాధిస్తూ వస్తున్నారు. అయితే ఈసారి రాజకీయ రంగు పులుముకోవడంతో కొంత ఉత్కంఠగా సాగాయి. గురువారం ఉదయం 8 గంటల నుంచి వ రెండు గంటల వరకు వరంగల్ ఏ.వి. వి జూనియర్ కళాశాలలో జరిగిన వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికల్లో మొత్తం 6368 ఓట్లు ఉండగా 2,442 ఓట్లు ఈరోజు పోలైనట్లు ఎన్నికల అధికారి వాల్యానాయక్ వెల్లడించారు. పోలైన ఓట్లలో ఎర్రబెల్లి ప్యానెల్ కు మెజార్టీ ఓట్లు రావడంతో విజయం ఖరారైంది. ప్రదీప్ రావు కామెంట్స్.. నాపై నమ్మకం ఉంచి మా ప్యానల్ ని గెలిపించిన ఖాతాదారులందరికి ధన్యవాదాలు అని చెప్పారు. వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంకు ను తెలంగాణ రాష్ట్ర మొత్తం విస్తరిస్తాం అని అన్నారు. బ్యాంక్ అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని ఓ పార్టీ వ్యక్తిని అయినప్పటికీ అందరు నన్ను ఎన్నుకోవడం సంతోషదాయకం.కొంతమంది వ్యక్తులు కావాలనే నాపై దుష్ప్రచారం చేశారు.అన్ని పార్టీల నాయకులు కలిసి రావడం సంతోషదాయకం. 400 వందల కోట్లలతో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు సేవలందిస్తామని తెలిపారు. తన ప్యానల్ కి ఓట్లు వేసినా ఖాతాదారులందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## అమీర్‌పేట వరదపై హైడ్రా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల సమాలోచనలు

**క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇరు విభాగాల అధికారులు**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**



అమీర్‌పేటలో వరద నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై హైడ్రా, జీ.హెచ్.ఎం.సీ కమిషనర్లు ఏ.వీ రంగనాథ్ , ఆర్.వీ కర్ణన్ సమాలోచనలు చేశారు. గురువారం క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. సారథీ స్టూడియో, మధురానగర్ వైపు నుంచి వచ్చే వరద కాలువలను పరిశీలించారు. మధురానగర్ మీదుగా శ్రీనగర్ వెస్ట్, ఈస్ట్ వరకూ సాగుతున్న భూగర్భ డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీమొత్తంలో వరద కిందకు రాకుండా పైన ఆపేందుకు తీసుకోవాల్సని చర్యలపైనా సమీక్షించారు. కృష్ణాకాంత్ పార్కులో ఉన్న చెరువును విస్తరించి.. కొన్ని గంటల పాటు వరదను నిలపగలిగితే.. మైత్రివనం పరిసరాలు నీట మునగకుండా జాగ్రత్త పడవచ్చునని ఇరువురు కమిషనర్లు నిర్ణయించారు. అలాగే.. బౌద్ధనగర్ గంగుబాయి కుంటను పునరుద్ధరించేందుకు కూడా చర్యలు వెంటనే చేపట్టాల్సిన అవసరాన్ని కూడా గుర్తించారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలు, వరద ఫ్లో పాటర్న్‌ను మ్యాప్‌ల ద్వారా గమనించారు. భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా సమస్యను పరిష్కరించాలని నిర్ణయించారు.

# రూరల్ డెవలప్మెంట్‌లో సైన్స్ ప్రాధాన్యత

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కే. యూ కామర్స్ కళాశాల సెమినార్ హాల్ లో జరిగిన ఇన్విటెడ్ టాక్ లో మూడవ రోజు ఉదయం స్పేస్ టెక్నాలజీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అనే అంశంపై డాక్టర్ కె. మృత్యుంజయ రెడ్డి, డైరెక్టర్ జిపి బిర్లా సైంటిఫిక్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ మాట్లాడుతూ స్పేస్ టెక్నాలజీలో వస్తున్నటువంటి మార్పులను తమ యొక్క ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సుర్రో గేట్స్ అండ్ అప్రాక్సిమేషన్స్ ఫర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అనే అంశంపై ప్రొఫెసర్ సి. రాఘవేంద్రరావు యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో వస్తున్నటువంటి కొత్త కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని రీసెర్చ్ స్కాలర్స్ లను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో రిజిస్టర్ చేసుకున్న పార్టిసిపేంట్‌లు ఓవరాల్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# క్యాన్సర్ నివారణకు కొత్త ఔషధాల ఆవిష్కరణ



**జై భీమ్ న్యూస్ కె.యూ క్యాంపస్**


కాకతీయ విశ్వవిద్యాలయం సైన్స్ కాంగ్రెస్ లో భాగంగా కే.యూ జూలోజి విభాగ సెమినార్ హాల్ లో హైదరాబాద్, ఇక్రిశాట్ శాస్త్రవేత్త ఆచార్య ఎ. నారాయణ రావు "క్లైమేట్ రేసిలిఎంట్ ఇంటిగ్రేటెడ్ వీద్ మనజ్మేంట్ (క్లైమేట్ – రెసిలైంట్ ఇంటిగ్రాటెడ్ వీడ్ మానేజ్మెంట్)" అంశం పై ఉపన్యసించారు, కలుపు నివారణ లో సాంకేతికత ప్రధాన భూమిక వహించింది అన్నారు, సాధారణం గా కలుపు నివారణ లో దిగుబడి పెరగటం తో పాటు ఎన్నో అంశాలు ముడిపడి ఉన్నాయి అన్నారు, రసాయన శాస్త్ర విభాగం సెమినార్ హాల్ లో హైదరాబాద్, ఐ.ఐ.టి ఆచార్యులు ఆచార్య కిషోర్ నట్టే రసాయన మరియు ఔషద పరిశ్రమ లో ఉపయోగించే ఉత్ప్రేరక సమ్మేళనాల ప్రభావం, పర్యావరణ పరిరక్షణ లో పాత్ర ను వివరించారు, విద్యార్థులు, ఆచార్యుల సందేహాలు నివృత్తి చేసారు, భౌతిక శాస్త్ర విభాగ సెమినార్ హాల్ లో ముంబై, బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) శాస్త్రవేత్త డాక్టర్ డి. విద్యాసాగర్ "రేడియోలోజికల్ ఎమర్జెన్సీ అండ్ ప్రిపేరెడ్నెస్ ఇన్ న్యూక్లియర్ మెడిసిన్ అంశం పై మాట్లాడుతూ అణు వైద్య విభాగంలో రేడియోలాజికల్ అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండలి అన్నారు, తీసుకోవలసిన పర్యవసానాల నుంచి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిచారు, టెక్నాలజీ తోడ్పాటు తెలిపారు, గణిత శాస్త్ర విభాగ సెమినార్ హాల్ లో బెంగళూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్సెస్ ఆచార్యులు ఆచార్య తిరుపతి గుడి మాట్లాడుతూ "డిఫరెంటిల్ ఈక్వేషన్స్ డైరీఛాలెట్ " పై ప్రసంగించారు, విబిన్న సమీకరణలు, ప్రవేశ విలువలు, షరతులు మానవ శరీరం లోని నుంచి వివరించారు, ఫార్మసీ కళాశాల సెమినార్ హాల్ లో విశ్రాంత ఆచార్యులు ఆచార్య డి.రామ్ బహు "ఫ్యూచరిస్టిక్ మెడిసిన్ : ఎక్సపెక్టషన్స్ అఫ్ ఇన్నోవాషన్స్ ఇన్ డ్రగ్ డిస్కోవరీ పై కాన్సర్ నివారణ లో వస్తున్న డ్రగ్స్ గురుంచి మాట్లాడారు, ఔషధల ఆవిష్కరణ కొత్త పుంతలు తొక్కుతుంది అని అన్నారు, ఆశాజనకంగా ఉంది అన్నారు, నూతన సాంకేతకత ప్రజల లో మెరుగైన చికిత్స ల పై నమ్మకం పెరుగుతుంది అన్నారు, ఫార్మసీ విభాగ మినీ సెమినార్ హాల్ లో గోవా, ఐ.సీ.పీ.ఆర్, శాస్త్రవేత్త డాక్టర్ వాలిఉర్ రహమాన్ "ప్రిడిక్టింగ్ వెస్ట్ ఏంట్రాక్టిక్ ఐస్ షీట్ కాలేపజ్ అండ్ సీ లెవెల్ రైస్ " అనే అంశం పై మాట్లాడుతూ పశ్చిమ అంటార్కిటిక్ ఐస్ షీట్ కూలిపోవడం మరియు సముద్ర మట్టం పెరుగుదలపై అంచనా వేయడం.ఇది భవిష్యత్తులో జరగబోయే వాతావరణ మార్పులపై అధ్యయనం చేయడాన్ని, ఆవశ్యకత ను వివరించారు." పై ప్రసంగించారు, విబిన్న సమీకరణలు, ప్రవేశ విలువలు, షరతులు మానవ శరీరం లోని నుంచి వివరించారు, ఫార్మసీ కళాశాల సెమినార్ హాల్ లో విశ్రాంత ఆచార్యులు ఆచార్య డి.రామ్ బహు "ఫ్యూచరిస్టిక్ మెడిసిన్ : ఎక్సపెక్టషన్స్ అఫ్ ఇన్నోవాషన్స్ ఇన్ డ్రగ్ డిస్కోవరీ " పై కాన్సర్ నివారణ లో వస్తున్న డ్రగ్స్ గురుంచి మాట్లాడారు, ఔషధల ఆవిష్కరణ కొత్త పుంతలు తొక్కుతుంది అని అన్నారు, ఆశాజనకంగా ఉంది అన్నారు, నూతన సాంకేతకత ప్రజల లో మెరుగైన చికిత్స ల పై నమ్మకం పెరుగుతుంది అన్నారు, ఫార్మసీ విభాగ మినీ సెమినార్ హాల్ లో గోవా, ఐ.సీ.పీ.ఆర్ , శాస్త్రవేత్త డాక్టర్ వాలిఉర్ రహమాన్ "ప్రిడిక్టింగ్ వెస్ట్ ఏంట్రాక్టిక్ ఐస్ షీట్ కాలేపజ్ అండ్ సీ లెవెల్ రైస్ " అనే అంశం పై మాట్లాడుతూ పశ్చిమ అంటార్కిటిక్ ఐస్ షీట్ కూలిపోవడం మరియు సముద్ర మట్టం పెరుగుదలపై అంచనా వేయడం.ఇది భవిష్యత్తులో జరగబోయే వాతావరణ మార్పులపై అధ్యయనం చేయడాన్ని, ఆవశ్యకత ను వివరించారు.

# ఇంజనీరింగ్ ఫీజుల పెంపుపై కీలక నిర్ణయం

**హైదరాబాద్,ఆగస్ట్21(జై భీమ్ న్యూస్):**

ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో ఫీజుల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళాశాలలు అందించే అకౌంట్స్‌తో పాటు- ఆయా కళాశాల్లో విద్యా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఫీజులు నిర్ధరించాలని నిర్ణయించింది. ఈమేరకు ఫీజుల పెంపునకు సంబంధించిన నిబంధనల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో విద్యార్థుల హాజరు, ఫేషియల్ రికగ్నేషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు సహా విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహిస్తున్నారా అనే అంశాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నట్టు- ఉత్తర్వుల్లో పేర్కొంది. కాలేజీలు నాణ్యమైన విద్య అందిస్తున్నాయా? ఆ కాలేజీల్లో విద్యార్థులకు ప్లేస్ మెంట్స్ ఎలా ఉన్నాయి అనే అంశాలపైనా దృష్టి సారించనుంది.

# పూర్వికుల మేధా సంపతికి మించిన గొప్ప ఆవిష్కరణలు లేవు





**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ప్రాచీన భారతీయ జ్ఞానాని కొట్టిపారవేయలేము" అని తిరువనంతపురం, ఈ.ఎస్.ఎస్.ఓ – ఎన్.ఎస్.ఈ.ఎస్. ఎస్.ఆచార్యులు ఆచార్య ఎన్.వి. చలపతి. కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియం సైన్స్ కాంగ్రెస్ లో "డైమండ్స్ ఫ్రం థైర్ బర్త్ టూ ఎటర్నిటి (డైమండ్స్ ఫ్రమ్ థెయర్ బర్త్ టూ ఏటీర్నిటీ)" అనే అంశం పై మూడవ రోజు జరిగిన సైన్స్ కాంగ్రెస్ సదస్సు ప్లేనరి సెషన్ లో ప్రసంగించారు, భూగోళ శాస్త్రం గొప్పది అని, కృత్రిమా డైమండ్ ల పై మోజు పెరిగినపట్టికి, సహజ సిద్ద డైమండ్ విలువైనది, గొప్పది, మన పూర్వికులు ఎప్పుడో కనిపెట్టారు అన్నారు, జ్యోతిష్య శాస్త్రం లో డైమండ్ ధారణ ప్రధాన్యాత ఉంది అన్నారు, భారతీయ డైమండ్ మార్కెట్ ప్రపంచం లో చాల పెద్దది అన్నారు, నైపుణ్యం తోనే ముడి గ్రాఫైట్ నుంచి వజ్రం వస్తుంది అన్నారు, సముద్రం లోపల వజ్రాలు ఉండవు అన్నారు, వ్యవసాయ భూములు, నది పరివాహక ప్రాంతాలు డైమండ్ లకు నిలయాలు అనటం సమజసం కాదు అన్నారు, అనంతరం మూడవ రోజు జరిగిన సైన్స్ కాంగ్రెస్ సదస్సులో ప్రముఖ వైజ్ఞానిక్ ప్రొఫెసర్ నందుల రఘురాం, గురుగోవుండ్ సింగ్ ఇంద్రప్రస్థ విశ్వవిద్యాలయం, న్యూ ఢిల్లీ ప్రొఫెసర్ ప్లీనరీ లెక్చర్ లో మాట్లాడుతూ. "నిలకడ అబివృద్ధి ఒక అరుదైన వస్తువు" అని తెలుపుతూ ఆహార ఉత్పాదకతకు అత్యవసరమైన నత్రజని (నైట్రోజన్) మరియు భాస్వరం (ఫాస్ఫరస్) సమ్మేళనాలు వ్యవసాయం, వ్యర్థ పదార్థ నిర్వహణలో సరైనవిధంగా ఉపయోగించుకోకపోవడం వలన పర్యావరణంపై గంభీరమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ పోషకాలు నేల, నీరు, గాలి మాటుకుపోవడం వలన కలుషితం, జీవవైవిధ్య నష్టం, వాతావరణ మార్పు అనే మూడు ప్రధాన గ్రహ స్థాయి సంక్షోభాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ ఆవిష్కరణలు మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థ (సర్క్యులర్ ఎకనామీ) దృక్పథం అత్యంత కీలకమని ప్రొఫెసర్ నందుల రఘురాం తెలిపారు. ఈ సదస్సులో డా.రఘురామ్ ప్రధానంగా స్థిరమైన పోషక వనరుల నిర్వహణ' అనే అంశంపై ఈ క్రింది ప్రధాన అంశాలను ఎత్తి చూపారు, వ్యవసాయంలో నత్రజని మరియు భాస్వరం సముచితంగా ఉపయోగించుకోకపోవడం (తక్కువ ఎన్.యూ.ఈ, పి.యూ. ఈ.) వలన అమ్మోనియా, నైట్రస్ ఆక్సైడ్ వంటి వాయువులు వాతావరణంలోకి, నైట్రేట్లు, ఫాస్ఫేట్లు నీటి వనరులలోకి కలిసిపోతున్నాయి. పరిశ్రమ, రవాణా సెక్టార్లలో ఇంధన దహనం వలన వెలువడే నైట్రోజన్ ఆక్సైడ్స్, సల్ఫర్ ఆక్సైడ్స్, అమ్ల వర్షాలు మరియు వాయు కణ మాటుకు కారణమవుతున్నాయి. నైట్రస్ ఆక్సైడ్,అనేది కార్బన్ డయాక్సైడ్ కంటే 270 రెట్లు ఎక్కువ గ్లోబల్ వార్మింగ్ సామర్థ్యం కలిగిన శక్తివంతమైన గ్రీన్హౌస్ వాయువు, ఇది వాతావరణ మార్పును వేగవంతం చేస్తుంది. మానవ నిర్మిత కార్యకలాపాల ద్వారా పోషకాల యొక్క సహజ చక్రాలు (బయోజియోకెమికల్ సైకిళ్ళు) భగ్నమై, గ్రహం యొక్క సుస్థిరత పరిమితులను (ప్లానెటరీ బౌండరీస్) దాటి వెళ్లడం వలన మానవాళి యొక్క సురక్షితమైన జీవన అవకాశం కుదుచు పడుతోంది. ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్న భారతదేశం, ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారతదేశం ప్రపంచంలో ముందంజలో నిల్చున్నది. భారతదేశం, దక్షిణ ఆసియా మరియు ప్రపంచ స్థాయి నత్రజని/భాస్వరం అంచనా అధ్యయనాలు శాస్త్రీయ ఇన్పుట్లను అందించాయి. తెలంగాణకు ఉన్న అవకాశాలు మరియు సూచనలు వివరించారు, ప్రొఫెసర్ రఘురాం తెలంగాణ రాష్ట్రం ఈ దిశలో మార్పు తీసుకురావడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఈ క్రింది చర్యల ద్వారా వ్యవసాయం, వ్యర్థ పదార్థ నిర్వహణ మరియు పర్యావరణాన్ని మార్చే అవకాశం ఉందని సూచించారు, వ్యవసాయ పద్ధతులలో మార్పునేలలో సహజ నత్రజనిని పెంచే పప్పుధాన్యాల (పల్లీ, మినుము, శనగ మొదలైన) పంటల వ్యవస్థలను పునరుద్ధరించడం. పర్యావరణ సంక్షోభాన్ని అధిగమించడానికి మరియు ఆహార భద్రతను నిర్ధారించడానికి స్థిరమైన పోషక వనరుల నిర్వహణ ఒక కీలకమైన స్తంభం. తెలంగాణ రాష్ట్రం, శాస్త్రం–ఆధారిత ఆవిష్కరణలు మరియు వృత్తాకార ఆర్థిక వ్యవస్థ సూత్రాలను దృష్టిలో ఉంచుకుని, ప్రపంచానికి ఒక ఆదర్శ మాదిరిగా నిల్చే అవకాశం ఉందని ప్రొఫెసర్ రఘురాం తమ మాటలతో నొక్కి చెప్పారు.

# కన్నుల పండుగలా సాగిన సైన్స్ కాంగ్రెస్ 2025







## సమిష్టి కృషితో ఘనవిజయం సాధించాం : ఆచార్య వైస్ ఛాన్సలర్ ప్రతాప్ రెడ్డి కే.యూ గోల్డెన్ జూబ్లీ సంబరాలకు నాంది గా సైన్స్ కాంగ్రెస్

**జై భీమ్ న్యూస్ కె.యూ క్యాంపస్**

శాస్త్రంతో పాటు సాంస్కృతిక వైభవం ప్రతిభంభించింది. ఆచార్య వెంకట్ రామ్ రెడ్డి. కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో గురువారం తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ – 2025 ముగింపు కార్యక్రమం జరిగింది. మూడు రోజుల పాటు అద్భుతమైన శాస్త్రీయ చర్చలు, ప్రదర్శనలు, ప్రత్యేక లెక్చర్లు జరిగిన ఈ కాంగ్రెస్ లో దేశవ్యాప్తంగా నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ. వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సైన్స్ కాంగ్రెస్ లో 7 స్కీమాటిక్ ట్రాక్స్ లో భాగంగా 48 ఆహ్వానిత లెక్చర్లు 9 వేదికలలో నిర్వహించబడ్డాయని తెలిపారు. అదేవిధంగా 5 ప్లీనరీ లెక్చర్లు, 164 ఓరల్ ప్రజెంటేషన్లు (ప్రతి విభాగంలో 22 చొప్పున), అలాగే 2 రోజుల పాటు పోస్టర్ ప్రెజెంటేషన్లు విజయవంతంగా జరిగినట్లు చెప్పారు. ఈ సందర్భంగా 21 ప్రత్యేక లెక్చర్లు ు ఉమెన్ సైంటిస్ట్ మీట్, టీచర్స్ మీట్, స్టూడెంట్స్ మీట్, ప్యానెల్ డిస్కషన్ వంటి కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయని వివరించారు. దేశంలోని 15 విభిన్న అకడమిక్ సంస్థల నుండి శాస్త్రవేత్తలు పాల్గొనగా, స్కూల్ విద్యార్థుల ప్రాజెక్ట్ ఎగ్జిబిట్స్ కూడా విశేష ఆకర్షణగా నిలిచాయని ఆయన అన్నారు. అదనంగా, రెండు రోజులు మొత్తం 5 గంటల పాటు తెలంగాణా సాంస్కృతిక కార్యక్రమాలు సాగి, శాస్త్రంతో పాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయని వివరించారు. పోస్టర్, ఓరల్ ప్రజెంటేషన్లతో కలిపి మొత్తం 780 మంది పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించడం విశేషమని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ప్రొ. రామచంద్రం మాట్లాడుతూ, శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టి సమాజ అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు కొనసాగించాలని సూచించారు. గౌరవ అతిథి, ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ ప్రొ. సత్యనారాయణ మాట్లాడుతూ, శాస్త్రసాంకేతిక పురోగతే లక్ష్యంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ పనిచేస్తోందని, విశ్వవిద్యాలయ పరిశోధనలు పారిశ్రామిక రంగానికి అనువర్తనాలుగా మారాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. ముఖ్య అతిథి, మాజీ సీసీఎంబీ డైరెక్టర్ మోహన్ రావు మాట్లాడుతూ, ఎఐ, ఎం.ఎల్, స్పేస్ రీసెర్చ్, బయోటెక్నాలజీ వంటి అంశాలపై జరిగిన సెషన్లు విజయవంతమయ్యాయని అభినందించారు. కేయూ స్వర్ణోత్సవాల సందర్భంలో ఈ కాంగ్రెస్ జరగడం ప్రత్యేకమని అన్నారు. ముగింపు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేయూ వైస్ చాన్సలర్ ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, "లెర్నింగ్, షేరింగ్, డిస్కషన్స్ ద్వారా పరిశోధనల్లో పురోగతి సాధ్యమవుతుంది" అన్నారు. మూడు రోజుల పాటు ఆరోగ్య పరిరక్షణ, స్పేస్, క్వాంటం పరిశోధనల అంశాలు విద్యార్థులు, పరిశోధకుల్లో ఆసక్తిని రేకెత్తించాయని వివరించారు. ఈ సందర్భంగా అకాడమీ ట్రెజరర్ ఎస్.ఏం. రెడ్డి, కేయూ యూజీసీ కోఆర్డినేటర్ ప్రొ. మల్లికార్జున్, సైన్స్ కాంగ్రెస్ చైర్మన్ ప్రొ. మల్లారెడ్డి, సెషన్స్ కోఆర్డినేటర్ ప్రొ. రవీందర్, అకాడమీ ఉపాధ్యక్షులు ప్రొ. సంజీవరావు, డా. లక్ష్మా రెడ్డి, డీన్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొ. సురేష్ లాల్, సైన్స్ డీన్ ప్రొ. హనుమంతు, ఫార్మసీ డీన్ ప్రొ. సమ్మయ్య లు కూడా ప్రసంగించారు.

**అవార్డులు..**

కాంగ్రెస్‌లో ఉత్తమ ప్రజెంటేషన్లకు అవార్డులు ప్రదానం చేశారు. ఫిజికల్ సైన్సెస్ బెస్ట్ ఓరల్: ఆనంది, బెస్ట్ పోస్టర్: వెంకట రమణ. మ్యాథమేటికల్ సైన్సెస్ బెస్ట్ ఓరల్: అభిలాష్, బెస్ట్ పోస్టర్: రాజ్ కుమార్ కెమికల్ సైన్సెస్ బెస్ట్ ఓరల్: నాగరాజు, బెస్ట్ పోస్టర్: విక్రమ్. ఇంజనీరింగ్,టెక్నాలజీ బెస్ట్ ఓరల్: సతీష్ కుమార్, బెస్ట్ పోస్టర్: ఫారిన్ ఫాతిమా. ఫార్మసీ బెస్ట్ ఓరల్: శిరీష, బెస్ట్ పోస్టర్: ప్రసాద్. ఎర్త్ సైన్సెస్ బెస్ట్ ఓరల్: శ్రీధర్, బెస్ట్ పోస్టర్: సతీష్. లైఫ్ సైన్సెస్ బెస్ట్ ఓరల్: డా. బీ. అనేద, బెస్ట్ పోస్టర్: లక్ష్మీ పునీత.. అతిథులు విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు.